క్లుప్తంగా

అక్రమ నిర్మాణాన్ని నిలిపివేయాలి



నిజామాబాద్ రూరల్: డిచ్‌పల్లి మండలంలోని సుద్దపల్లి–దేవ్‌పల్లి శివారులో సీఎంకే యాజమాన్యం అక్రమంగా నిర్మిస్తున్న ప్రహరీ గోడ పనులు వెంటనే నిలిపి వేయాలని మండల బీజేపీ అధ్యక్షుడు వెంకటరమణ అన్నారు. డిచ్‌పల్లిలో ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సుద్దపల్లి రెవెన్యూ పరిధిలోని దేవ్‌పల్లి గ్రామ పంచాయతీ తుట్టకుంట కట్ట వెంబడి సీఎంకే యాజమాన్యం అక్రమంగా ప్రహరీ నిర్మించిందన్నారు. అయినా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. సుద్దపల్లి గ్రామా రెవెన్యూకు సంబంధించిన సర్వే నంబర్ 613లో 10–23 గుంటల భూమి ఉందన్నారు. క్షేత్రస్థాయిలో రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి స్థలాన్ని పరిశీలించి అందరికి న్యాయం చేయాలని కోరారు. అమృతాపూర్ సర్పంచ్ స్వామి, బీజేపీ నాయకులు రవి, దిలీప్, బాలన్న, లక్ష్మన్,తేజ, రాజ్ కుమార్‌లు పాల్గొన్నారు

నియామకం



వినోద్‌కుమార్

నిజామాబాద్ నాగారం: గంగపుత్ర ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా జిల్లాకు చెందిన మాడవేడి వినోద్ కుమార్ ఎన్నికయ్యారు. హైదరాబాద్‌లో ఆదివారం నిర్వహించిన గంగపుత్ర ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షుడు ర చ్చరఘు, రాజన్న, న్యాయవాది పూస మల్లేష్, పాక శంకర్, అశోక్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

నిజామాబాద్‌అర్బన్: నగరంలో ఆదివారం ఏబీవీపీ(అఖిల భారత విద్యార్థి పరిషత్) నగర నూతన కార్యవర్గంను సంఘ సభ్యులు ఎన్నుకున్నారు. నగర అధ్యక్షుడిగా వెంకటకృష్ణ, నగర కార్యదర్శిగా జగదీష్ ఇతర సభ్యులను ఎన్నుకున్నారు. జిల్లా కన్వీనర్ సునీల్, తదితరులు తెలిపారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



జక్రాన్‌పల్లి: కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో బ్రహ్మానందం సూచించారు. మండలంలోని మునిపల్లిలో ఆదివారం కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీడీవో బ్రహ్మానందం కేంద్ర పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. సర్పంచ్ సాయరెడ్డి, ఉపసర్పంచ్ సాయన్న, ఏపీవో రవి, కార్యదర్శి శ్రీనివాస్, సీసీ గంగాధర్, ఏవో దేవిక, మండల పశువైద్యాధికారిణి శిరీషా,టెక్నికల్ అసిస్టెంట్ రాంబాబు పాల్గొన్నారు.




ఆర్థికసాయం అందజేత



ఇందల్‌వాయి: మండలంలోని ఎల్లారెడ్డిపల్లె గ్రామానికి చెందిన పలు బాధిత కుటుంబాలకు ఆదివారం బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి దినేష్ కులాచారి ఆర్థిక సహాయం అందజేశారు.పార్టీ మండలాధ్యక్షుడు నాయిడి రాజన్న, పాట్కూరి తిరుపతిరెడ్డి, శ్రీనివాస్, లింగం, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి విరాళం



జక్రాన్‌పల్లి: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి ఆదివారం పూర్వ విద్యార్థులు మాలవత్ బాలాజీ లక్ష్మణ్ రూ.5వేలు, బానవత్ జగ్మాల్ రూ.5వేల విరాళాన్ని అందజేశారు. పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ గడ్డం రాజిరెడ్డి, సర్పంచ్ చంద్రకళా బాల్‌కిషన్, ఎంపీటీసీలు గంగారెడ్డి, మరియా సతీష్ తదితరులు పాల్గొన్నారు.

తడి-పొడి చెత్తపై అవగాహన ఏదీ?

- నగరంలో ఇష్టారాజ్యంగా చెత్తసేకరణ
- పర్యవేక్షించని అధికారులు



నగరంలో రోడ్డు పక్కన చెత్తాచెదారం



ఓ అపార్ట్‌మెంట్ నుంచి చెత్తను తీసుకెళ్తున్న నగర మున్సిపల్ సిబ్బంది

నిజామాబాద్‌నాగారం: నగరంలో నిత్యం చెత్త సేకరణ ఇష్టారాజ్యంగా జరుగుతోంది. తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాల్సి ఉండగా, మున్సిపల్ సిబ్బంది మాత్రం అంతా గంపగుత్తగా చెత్తను సేకరిస్తున్నారు. తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి, వాట నుంచి సేంద్రియ ఎరువులు తయారు చేయడం ప్రభుత్వ లక్ష్యం. కానీ పర్యవేక్షణ చేయాల్సిన అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రభుత్వ లక్ష్యం నీరుగారుతోంది. అలాగే పలు డివిజన్లలో రోడ్ల పక్కన వ్యర్థాలను సిబ్బంది తొలగించకపోవడంతో పేరుకుపోతున్నాయి.

సిబ్బంది, వాహనాలు ఉన్నా..

నగర కార్పొరేషన్‌లో ఆరు జోన్ కార్యాలయాలున్నాయి. నాందేవ్‌వాడ, గోల్‌హనుమాన్, పెద్దబజార్, రాజీవ్‌గాంధీ ఆడిటోరియం, కంఠేశ్వర్, అర్సపల్లిలో జోన్ కార్యాలయాలున్నాయి. ఒక్కో జోన్ పరిధిలో క్లస్టర్ ఆఫీసర్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్‌తో పాటు పదుల సంఖ్యలో జవాన్‌లు ఉన్నారు. అలాగే చెత్త తరలించడానికి ఒక్కో జోన్‌కు 15 టాటామీనీ వాహనాలు, ట్రాక్టర్లతో పాటు 220కిపైగా కార్మికులు ఉన్నారు. ప్రతినిత్యం ఆయా జోన్ పరిధిలోని డివిజన్లు, కాలనీల్లో వాహనాల ద్వారా చెత్త సేకరిస్తున్నామని అధికారులు చెబుతున్నారు. ఇంటింటికీ వాహనాలు తిప్పుతున్నామంటున్నారు. కానీ ఎక్కడ కూడా తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించడం లేదు.

తడి, పొడి చెత్తకు డబ్బాలు..

నగరంలో గతంలో ఇంటింటికి తడి, పొడి చెత్త సేకరణ కోసం డబ్బాలను పంచారు. గత కొన్ని నెలల నుంచి తడి, పొడి చెత్త సేకరణ లేకుండాపోయింది. మొదట్లో అవగాహన కల్పించారు. వాహనాల్లో సైతం చెత్త సేకరణ గురించి చెప్పేవారు. ప్రస్తుతం గంపగుత్తగా చెత్త సేకరణ చేస్తున్నారు. పర్యవేక్షణ చేయాల్సిన శానిటేషన్ ఇన్‌చార్జి అధికారి చోద్యం చూస్తున్నారు. తడి, పొడి చెత్త సేకరణ చేస్తే డంపింగ్‌యార్డులో ఎరువులు తయారు చేసి, మున్సిపల్ కార్యాలయం ఎదుట అమ్మేవారు. దీంతో ఎంతో కొంత మున్సిపల్‌కు ఆదాయం వచ్చేది. ఇన్‌చార్జి అధికారి పర్యవేక్షణ కరువవడంతో కిందిస్థాయి సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా చెత్తసేకరణపై మున్సిపల్ కమిషనర్ దృష్టిపెట్టాలని నగరవాసులు, పర్యావరణవేత్తలు కోరుతున్నారు.

బాల్కొండలో ‘రియల్’ ఆగడాలు

- అక్రమంగా వెలుస్తున్న వెంచర్లు
- జాగా కనిపిస్తే పాగా వేస్తున్నారు
- ప్రభుత్వ భూములనూ వదలని వ్యాపారులు



అక్రమంగా ఏర్పాటు చేసిన వెంచర్‌లోని రాళ్లను తొలగిస్తున్న జీపీ సిబ్బంది (ఫైల్)

బాల్కొండ: మండల కేంద్రంలో రియల్ ఎస్టేట్ దందా జోరుగాసాగుతోంది. ఇదే అదునుగా కొందరు ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా వెంచర్లను ఏర్పాటు చేస్తున్నారు. మండల కేంద్రంలోని సర్వే నంబర్లు 1184, 1185, 1186లో లే అవుట్ లేకుండా అక్రమంగా వెంచర్ చేయగా, గ్రామ పంచాయతీ అధికారులు చర్యలు తీసుకున్నారు. ప్లాట్ల హద్దుల కోసం పాతిన రాళ్లను తొలగించారు. పైకి ఈ ఒక్క ఘటన మాత్రమే కనపిస్తుండగా, ఇంకా ఎన్నో అక్రమ వెంచర్లు ఉన్నాయనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఇన్నాళ్లు మత్తులో ఉన్న అధికారులు అక్రమంగా ఏర్పాటు చేసిన వెంచర్లపై చర్యలు తీసుకుంటుండడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

రోజుకో వెంచర్!

బాల్కొండ మండల కేంద్రంలో భూముల ధరలకు రెక్కలు రావడంతో జాగా కనిపిస్తే పాగా వేస్తున్నారు. దీంతో రోజుకో వెంచరు ఏర్పాటవుతోంది. సాయికుంట, నాగుల కుంటలను అనుసంధానం చేస్తూ తవ్విన కాలువను గత పదిరోజుల క్రితం పూడ్చి ఇంటిని నిర్మించేందుకు ప్రయత్నించారు. బాల్కొండలో ప్రభుత్వ భూములకు రక్షణ ఎంత మేరకు ఉందో ఈ ఘటన ఎత్తిచూపుతోంది. కాలువలు, గుట్టలు సరిపోవడం లేదు. గుట్టలను కూడ తవ్వుతూ ప్లాట్లుగా ఏర్పాటు చేస్తున్నారు. గతంలో ప్రభుత్వ భూముల్లో ప్లాట్లు ఏర్పాటు చేస్తే హద్దు రాళ్లను తొలిగించినప్పటికీ ఎక్కడా మార్పు లేదు. రియల్ మోసాలుకు అడ్డూఅదుపు లేకుండపోతోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంలోని షపిల్ కట్ట కనిపించకుండాపోయింది. 1333 సర్వే నంబరులోని ప్రభుత్వ భూమి మాయమైంది. ఇలా చెప్పకుంటూ పోతే మండల కేంద్రంలో రియల్ ఎస్టేట్ వ్యాపారుల ఆగడాలు ఎన్నో ఉన్నాయి. ఉన్నతాధికారులు స్పందించి అక్రమ వెంచర్లపై, ప్రభుత్వ భూముల కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

> **చర్యలు తీసుకుంటాం**
>
> గ్రామంలో అక్రమ వెంచర్లు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. మా దృష్టికి వచ్చిన వెంచర్లలో రాళ్లను తొలిగించాం. ఆ వెంచర్‌లో ప్లాట్లు కొనుగోలు చేయొద్దని సూచించాం. ప్రభుత్వ భూముల రక్షణ కోసం ఉన్నతాధికారులకు విన్నవించాం.
>
> – రజినీకాంత్‌రెడ్డి, ఈవో, బాల్కొండ

ఘనంగా సపోస్ క్రిస్మస్ వేడుకలు



నగరంలో కేక్ కట్ చేస్తున్న టీఎన్‌జీవో నాయకులు, పాస్టర్లు

సుభాష్‌నగర్: నగరంలోని గౌతంనగర్ బేతస్థ ఏజీ చర్చిలో ఆదివారం టీఎన్‌జీవో ఆధ్వర్యంలో సపోస్ క్రిస్మస్ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జాన్సన్ పాస్టర్, జోసెఫ్ పాస్టర్, ఆల్ ఇంటిగ్రేటెడ్ క్రిస్టియన్ కౌన్సిల్ జిల్లా అధ్యక్షుడు డేవిడ్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, కేక్ కట్ చేశారు. టీఎన్‌జీవో జిల్లా అధ్యక్షుడు, ఎంప్లాయీస్ జేఏసీ జిల్లా చైర్మన్ అలుక కిషన్ క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అలుక కిషన్ మాట్లాడుతూ.. కులమతాలకతీతంగా టీఎన్‌జీవో ఆధ్వర్యంలో పదేళ్లకుపైగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. టీఎన్‌జీవో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్, సహాధ్యక్షుడు చిట్టి నారాయణరెడ్డి, కేంద్ర బాధ్యులు పోల శ్రీనివాస్, జాకీర్ హుస్సేన్, సంజీవయ్య, ఉమాకిరణ్, శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

ముస్తాబైన చర్చీలు..

నిజామాబాద్ రూరల్: డిచ్‌పల్లి మండలంలోని ధర్మారం (బీ), బర్ధిపూర్ గ్రామంలోని చర్చీలు క్రిస్మస్ వేడుకలకు ముస్తాబయ్యాయి. ఆయా చర్చి కమిటీ సభ్యులు చర్చిలను విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. నేటి క్రిస్మస్ వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు.

క్రిస్మస్ శుభాకాంక్షలు: డీసీపీ జయరామ్

ఖలీల్‌వాడి: ప్రజలందరికి నేడు క్రీస్తు జన్మదినం సందర్భంగా క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు డీసీపీ జయరామ్ తెలిపారు. అలాగే రాబోయే నూతన సంవత్సరంలో ప్రజలందరు వారి కుటుంబ సభ్యులతో నిండు ఆయురారోగ్యాలతో సుఖసంతోషములతో ఉండాలన్నారు. ఎల్లప్పుడు ప్రజలు, పోలీస్ సిబ్బంది స్నేహ పూర్వకంగా సోదరభావముతో ఉండాలన్నారు.





ధర్మారంలో, బర్ధిపూర్ గ్రామాల్లో ముస్తాబైన చర్చీలు

ఏఐఎస్‌బీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నాగరాజు

బోధన్: మండలంలోని నాగన్‌పల్లి గ్రామానికి చెందిన దేవర్ల నాగరాజు ఏఐఎస్‌బీ(ఆలిండియా స్టూడెంట్ బ్లాక్) రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఇటీవల హైదరాబాద్‌లోని ఏఐఎఫ్‌బీ (ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్) పార్టీ కార్యాలయంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారు సురేందర్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి తేజదీప్ రెడ్డి సూచనల మేరకు ఏఐఎస్‌బీ రాష్ట్ర నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా జవారే రాహుల్ (నిర్మల్), ఉపాధ్యక్షులుగా అతికం రాజశేఖర్‌గౌడ్(కరీంనగర్), దేవర్ల నాగరాజు(నిజామాబాద్), ప్రధాన కార్యదర్శిగా హకీం నవీద్(వరంగల్), సహాయ కార్యదర్శులుగా పి వేణు(సిద్దిపేట), ప్రవీణ్‌కుమార్(నల్లగొండ), కోశాధికారిగా రోహిత్(వరంగల్)తోపాటు మరో ఏడుగురు కార్యవర్గ సభ్యులతో కమిటీని ఎన్నుకున్నట్లు జాతీయ ఉపాధ్యక్షుడు గొల్లపల్లి రాజుగౌడ్ ఆదివారం తెలిపారు. సంఘ నిర్మాణం, మరింత పటిష్టత కోసం పాటుపడుతామని నాగరాజు పేర్కొన్నారు.

స్వచ్ఛ కాలనీ.. సమైక్య కాలనీ



ఆర్మూర్: పట్టణంలోని జర్నలిస్ట్ కాలనీలో అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో 26వ ఆదివారం స్వచ్ఛ కాలనీ.. సమైక్య కాలనీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అభివృద్ధి కమిటీ ప్రతినిధులు, కాలనీ వాసులు కలిసి రెండు గంటలపాటు శ్రమించి కాలనీలోని పిల్లల పార్కును శుభ్రం చేశారు, ముళ్ల పొదలను, పిచ్చి మొక్కలను తొలగించారు. స్వచ్ఛతలో తాము సైతం అంటూ చిన్నారులు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు అశోక్ మాట్లాడుతూ.. కరోనా మహమ్మారి మళ్లీ ప్రబలుతున్న దృష్ట్యా కాలనీ వాసులు అప్రమత్తంగా ఉండాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

త్రీ ఫేస్ విద్యుత్‌ను పునరుద్ధరించాలి



ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డిని సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఎడపల్లి (బోధన్): మండలంలోని పోచారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డిని జిల్లా కేంద్రంలోని తన నివాసంలో ఆదివారం కలిశారు. ఎమ్మెల్యేను సన్మానించి పుష్ప గుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నవంబర్ నెలలో గాలివాన కారణంగా తమ ఊరికి త్రీ ఫేస్ విద్యుత్ సరఫరా నిలిచిపోయిందన్నారు. ఆ రోజు నుంచి ఇప్పటి వరకు పరిస్థితి అలాగే ఉందని, విద్యుత్ సరఫరాను పునరుద్ధరింపజేయాలని ఎమ్మెల్యేను కోరారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో నాయకులు నీరడి రవి కుమార్, జక్కు సాయన్న, బాజనుల గంగారాం, నీరడి సాయన్న, గోవింద్‌రెడ్డి, చిన్న దుర్గయ్య, ఎస్‌కే రజాక్, కట్ట సుదర్శన్, కట్ట సంతోష్, నడిపి సాయిలు, కోల విజయ చందర్ పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

వైభవంగా మల్లన్న జాతర



సిరికొండ: మండల కేంద్రంలోని మల్లికార్జున స్వామి ఆలయం వద్ద ఆదివారం జాతరను వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం వద్ద మల్లన్న స్వామికి ఇష్టమైన పట్నం వేశారు. భక్తులు స్నానాలు చేసి తడి బట్టలతో పవిత్రంగా భావించే అగ్ని గుండాల నుంచి నడుస్తు వెళ్లారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నసత్రం ఏర్పాటు చేశారు.

ఘనంగా మల్లికార్జునస్వామి కల్యాణోత్సవం



నిజామాబాద్ రూరల్: మండలంలోని సారంగపూర్ లోగల కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయంలో ఆదివారం స్వామివారి కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. కార్యక్రమంలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ హాజరై, పూజలు నిర్వహించారు. కురుమ సంఘ నాయకులు, ప్రసాద్, రాములు, అరుణ్, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న గీతా పారాయణ యజ్ఞం



ఎడపల్లి (బోధన్): ఎడపల్లి మండలంలోని ఠాణాకలాన్‌లో గీతా పారాయణ యజ్ఞం కొనసాగుతోంది. మూడోరోజైన ఆదివారం వేదమంత్రోచ్ఛారణలతో గ్రామస్తులు యజ్ఞం చేశారు. 70 ఏళ్ల నుంచి ప్రతి ఏడాది ఐదు రోజులపాటు గీతా పారాయణ యజ్ఞం నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు.

అయ్యప్ప భక్తుల శోభాయాత్ర



వర్ని: మండల కేంద్రంలో అయ్యప్ప మాలధారులు ఆదివారం అయ్యప్ప ఉత్సవ విగ్రహంతో ఊరేగింపు నిర్వహించారు. అయ్యప్ప ఆలయం నుంచి ప్రధాన వీధుల కుండా శోభయాత్ర కొనసాగింది. మహిళలు, అయ్యప్ప భక్తులు, మాలధారులు పాల్గొన్నారు. సుమారు నాలుగు గంటలపాటు గ్రామంలోని ప్రధాన వీధుల్లో శోభాయాత్ర నిర్వహించారు.

క్షేత్రస్థాయి పరిశీలన కోసం సంకల్పయాత్ర



గ్రామసభలో మాట్లాడుతున్న ఎంపీడీవో

రెంజల్(బోధన్): కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల క్షేత్రస్థాయి పరిశీలనే వికసిత్ భారత్ సంకల్పయాత్ర ఉద్దేశమని ఎంపీడీవో శంకర్ పేర్కొన్నారు. మండలంలోని కందకుర్తి, కళ్యాపూర్ గ్రామాల్లో ఆదివారం కేంద్ర పథకాల పై అవగాహన సమావేశాలు నిర్వహించారు. ప్రభుత్వ శాఖల ద్వారా అందుతున్న పథకాల లబ్ధిని ఆయా శాఖల అధికారులు గ్రామస్తులకు వివరించారు. ఎల్ఈడీ వ్యాన్ ద్వారా ప్రధాని మోదీ సందేశాన్ని గ్రామస్తులకు వినిపించారు. అనంతరం క్యాలెండర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచులు ఖలీం బేగ్, కాశం నిరంజన, నీలా విండో చైర్మన్ ఇమాం బేగ్, ఉప సర్పంచులు యోగేశ్, జల్లయ్య, ఎస్‌బీఐ షాటాపూర్ బ్రాంచి మేనేజర్ శాస్త్రి, కార్యదర్శులు నవీణ్, రోజా, సిబ్బంది పాల్గొన్నారు.

కనులపండువగా శ్రీవారి కల్యాణోత్సవం



రుద్రూర్: పోతంగల్ మండల కేంద్రంలోని బాలజీ మందిరంలో ఆదివారం శ్రీవారి కల్యాణోత్సవం, పల్లకీసేవ కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని ఆలయ కమిటీ, స్వామి వివేకానంద యూత్ ఆధ్వర్యంలో రెండులపాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. భజనలు, సంకీర్తనలతో ఆలయం మారుమోగింది. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. సమీప గ్రామాల నుంచి భక్తులు తరలిరాగా, అన్నదానం ఏర్పాటు చేశారు.

దత్తాపూర్‌కు చేరిన అయోధ్య కలశం

డొంకేశ్వర్(ఆర్మూర్): అయోధ్య నుంచి రాముల వారి కలశం డొంకేశ్వర్ మండలం దత్తాపూర్, తొండాకూర్ గ్రామాలకు ఆదివారం చేరుకుంది. పవిత్రమైన కలశంతో మహిళలు, గ్రామస్తులు డప్పు వాయిద్యాలు, మంగళహారతుల నడుమ ఊరేగింపు నిర్వహించారు. ముందుగా పెద్దమ్మతల్లి, దత్త ఆశ్రమం, హనుమాన్ మందిరాల్లో పూజలు నిర్వహించి తిరిగి అయోధ్యకు పంపించారు. ఆయోధ్య రామకలశం తమ గ్రామాలకు రావడం అదృష్టంగా భావిస్తున్నామని ప్రజలు పేర్కొన్నారు.

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	16	26	గాజరుగడ్డ	40	60
బెండకాయ	60	90	పచ్చిమిర్చి	50	75
జీరకాయ	60	90	దోసకాయ	20	40
దొండకాయ	45	75	ఆలుగడ్డ	16	35
జీర్నిసుకాయ	50	80	గోబిగడ్డ	15	30
కాకరకాయ	30	50	గోబిపువ్వు	40	60
వంకాయ	20	40	బీట్‌రూట్	30	60
పాలకూర	40	60	కరివేపాకు	60	80
మెంతికూర	70	100	చామగడ్డ	40	60
కొత్తిమీర	30	50	గోరుచిక్కుడు	50	70
పుదీనా	50	80	చిక్కుడుకాయ	50	70
క్యాప్సికం	50	80			

– సుభాష్‌నగర్

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	63,300	వెండి (కిలో)	77,800
22 క్యారెట్స్	58,367		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు	డ్రెస్డ్	160
	(కిలోకు)	లైవ్	120
స్కిన్‌లెస్	200	మటన్	750

పెండింగ్ బిల్లులు చెల్లించాలి



రుద్రూర్: డబుల్ బెడ్‌రూం ఇళ్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ డిమాండ్ చేశారు. కోటగిరి మండల కేంద్రంలో ఆదివారం ఆయన పార్టీ నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. డబుల్ బెడ్‌రూం ఇళ్ల బిల్లుల చెల్లింపులో స్పష్టత లేదని, దీనిపై విచారణ చేయించి బాధితులకు న్యాయం చేయాలన్నారు. పెండింగ్ బిల్లులతోపాటు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో బాన్సువాడ నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి దుబాస్ రాములు, మండలకార్యదర్శి విఠల్ గౌడ్, నాయకులు గంగాధర్, హన్మాండ్లు, దశరథ్, గంగారాం తదితరులు పాల్గొన్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-2	డంకీ(హిందీ) 9.30, 4.15, 10.30 హాయ్ నాన్న(తెలుగు) 7.25
స్క్రీన్-3	సలార్(తెలుగు) 9.25, 12.45, 4.05, 7.25, 10.45

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	సలార్(తెలుగు) 8.00, 11.35, 3.10, 6.45, 10.20
స్క్రీన్-2	సలార్(తెలుగు) 8.30, 12.05, 3.40, 7.15, 10.50
స్క్రీన్-3	సలార్(తెలుగు) 6.40, 11.00 ఆక్వామెన్2(ఇంగ్లీష్-3డీ)-10.15,8.15 హాయ్ నాన్న(తెలుగు)-1.00 యానిమల్(తెలుగు)-4.15
స్క్రీన్-4	డంకీ(హిందీ) 9.20, 12.40, 4.00, 7.20, 10.40
దేవి	సలార్(తెలుగు)
నటరాజ్	యానిమల్(హిందీ)
లలితామహల్	సలార్(తెలుగు)
విజయ్	సలార్(తెలుగు)